క్లుప్తంగా

అరబుపాలెం పాఠశాలలో గాంధీ విగ్రహం ఏర్పాటు



అరబుపాలెం ఎంపీపీ స్కూల్లో గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్న దృశ్యం

మునగపాక : ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు పాటుపడాలని అరబుపాలెం సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. అరబుపాలెం ప్రాథమిక పాఠశాలలో శనివారం మహాత్మాగాంధీ విగ్రహాన్ని నెలకొల్పారు. ఇటీవల అనకాపల్లి స్విమ్మింగ్ పూల్‌లో ఈత నేర్చుకుంటూ మృత్యువాతకు గురైన రాపేటి పవన్ వెంకట్ జ్ఞాపకార్థం అతని కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో గాంధీ విగ్రహం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ ఎస్.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో మెరుగైన సేవలు : డీఎంహెచ్‌వో



తిమ్మరాజుపేటలో సూచనలిస్తున్న జిల్లా ఆరోగ్య శాఖ అధికారి హేమంత్

మునగపాక : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఎ.హేమంత్ కోరారు. తిమ్మరాజుపేటలో శనివారం జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ శిబిరాన్ని ఆయన పరిశీలించి సూచనలు అందించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ప్రజలకు సకాలంలో మెరుగైన సేవలందించే అవకాశం ఉంటుందన్నారు. చూచుకొండ పీహెచ్‌సీ పరిధిలో ఇంతవరకు ప్రజలకు అందిన వైద్య సేవల గురించి వైద్యాధికారి ఎస్తేర్‌రాణిని అడిగి తెలుసుకున్నారు.

నాణ్యతలో రాజీ లేకుండా భవన నిర్మాణాలు

మునగపాక : నాగవరం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మాజీ ఎంపీపీ దాసరి గౌరీలక్ష్మి అప్పారావు కోరారు. మండలంలోని నాగవరంలో జరుగుతున్న విలేజ్ హెల్త్ క్లినిక్ పనులను శనివారం పరిశీలించారు. ప్రజారోగ్యంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, గ్రామంలో సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ భవన నిర్మాణాల నాణ్యత విషయంలో రాజీ లేకుండా చూడాలన్నారు.

రహదారి భద్రత నిబంధనలు పాటించాలి



మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

యలమంచిలి: రహదారి భద్రత నియమాలను అందరూ తప్పక పాటించాలని వైఎస్సార్ సీపీ యలమంచిలి మండల నాయకుడు, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి భర్త రాము అన్నారు. ఏటికొప్పాకలో రహదారి భద్రత నియమాలపై స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడారు. అనంతరం డీఆర్‌డీపీ సిబ్బంది రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కరణం రవి,ఈవోలు తల్లిబాబు, డీఆర్‌డీపీ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకన్న క్షేత్రానికి భక్తుల తాకిడి



అన్న ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

నక్కపల్లి: ఉపమాక వెంకన్నను శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు విశేష పూజలు నిర్వహించిన అనంతరం కొండదిగువన ఉత్సవమూర్తులకు, ఆండాళ్లమ్మవారికి, క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామివారికి నిత్యపూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 500 మంది అన్నప్రసాదం స్వీకరించినట్టు ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ తెలిపారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



గర్భిణులకు రేషన్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



కిట్‌లను అందజేస్తున్న వైస్ ఎంపీపీ లక్ష్మి



గర్భిణులను ఆశీర్వదిస్తున్న జెడ్పీటీసీ సూరిబాబు

ఎస్.రాయవరం: గర్భిణులు,బాలింతలకు పోషకాహారం ఎంతో మేలు చేస్తుందని, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా కొరుప్రోలు క్యాంపు కార్యాలయం వద్ద శనివారం టేక్ హోం రేషన్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సమకూర్చే పోషకాహారాన్ని విధిగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఎం.శ్రీవిద్యా, ఎస్.రాయవరం ఎంపీపీ కోన లోవలక్ష్మి, మత్స్యకార సంఘ డైరెక్టర్ చోడిపల్లి శ్రీనివాసరావు,వైఎస్సార్‌సీపీ మండలశాఖ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు,శీరం నరసింహమూర్తి, నక్కపల్లి జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, సర్పంచ్‌లు కోశెట్టి వెంకటరమణ, శానాపతి శ్రీరాములు,పాలవర్తి పాపారావు,మైలపల్లి శ్రీనివాసరావు,ఎంపీటీసీ కేసుబోయిన వెంకటలక్ష్మి,పైనుగొల్లు పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి దోసపాత్రుని హనుమంతరావు,వైఎస్సార్‌సీపీ నాయకులుశ్రీపతిరాజు,వర్మరాజు , పోలిశెట్టి పెద ఈశ్వరరావు,అచ్యుతరామరాజు పాల్గొన్నారు.

రాంబిల్లి: పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని దిమిలి సర్పంచ్ బంగారు చిలుకు అన్నారు. దిమిలి అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు జగనన్న సంపూర్ణ పోషణ కిట్లను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నగిరెడ్డి మురళీకృష్ణ, అంగన్‌వాడీ వర్కర్లు, పోషణ సఖిలు పాల్గొన్నారు. మామిడి వాడలో సర్పంచ్ ఎం.అప్పలనర్స జగనన్న సంపూర్ణ పోషణ కిట్లను లబ్ధిదారులకు అందజేశారు.

పాయకరావుపేట: స్థానిక రాజీవ్‌నగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ లంక సూరిబాబు పాల్గొన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు పల్లా ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.సౌజన్య పాల్గొన్నారు. మంగవరంలో సర్పంచ్ వంగలపూడి సత్యవతి రామారావు, ఎంపీటీసీ గూటూరు విజయలక్ష్మి రామగోవిందు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు.

నక్కపల్లి: వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద ప్రభుత్వం గర్భిణులు, బాలింతలకు అందజేస్తున్న సరుకులను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ తెలిపారు. రాజయ్యపేటలో శనివారం ఆమె లబ్ధిదారులకు పంపిణీ చేసి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలం నరేంద్రపురంలో మల్లవరం సర్పంచ్ పిన్నమరాజు వాసు,ఎంపీటీసీ ఎంపీటీసీ రావి లక్ష్మి నాగ శోభన్ బాబులు గర్భిణులు, బాలింతలకు శనివారం పౌష్టికాహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చందక బాబ్జి,రావి వెంకటి,రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో శనివారం బాలింతలకు,గర్భిణులకు సర్పంచ్ దొడ్డి వెంకట లక్ష్మి కృష్ణ పౌష్టికాహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మునగపాక: మహిళలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం శ్రేయస్కరమని మండల పరిషత్ ఉపాధ్యక్షులు బోజా లక్ష్మి అన్నారు.మండలంలోని చెర్లోపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం బాలింతలు,గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే తగిన పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పికొండ సత్యవతి,ఉప సర్పంచ్ బోజా శ్రీనివాసరావు పాల్గొన్నారు. గంగాదేవిపేటలో మూలపేట సర్పంచ్ టీశెట్టి గంగప్పలనాయుడు,ఉప సర్పంచ్ మొల్లేటి దేవిచంద్ర, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత నరసింహనాయుడు ఆధ్వర్యంలో సంపూర్ణ పోషణ కిట్‌లను అందజేశారు. తిమ్మరాజుపేటలో సర్పంచ్ భీమిశెట్టి మంగలక్ష్మి,ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, ఉమ్మలాడలో సర్పంచ్ సూరిశెట్టి గంగయమ్మల ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లను అందజేశారు.



దిమిలిలో జగనన్న సంపూర్ణ పోషణ కిట్ అందజేస్తున్న సర్పంచ్ చిలుకు



పోషకాహారం పంపిణీ చేస్తున్న కాసులమ్మ



గర్భిణులు,బాలింతలకు పోషకాహారాన్ని అందజేస్తున్న సర్పంచ్ పిన్నమరాజు వాసు

పిల్లి అప్పారావు కుటుంబాన్ని పరామర్శించిన బొడ్డేడ



అప్పారావును పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

మునగపాక : యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు కుటుంబ సభ్యులను శనివారం వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ పరామర్శించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ పిల్లి అప్పారావు తండ్రి వెంకన్న ఈ నెల 4వ తేదీన మృతిచెందారు. విషయం తెలుసుకున్న ప్రసాద్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ దిమ్మల అప్పారావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కొండలరావు, అంబేద్కరిజమ్ పునాది అసోసియేషన్ కన్వీనర్ బుజ్జిబాబు పాల్గొన్నారు.

నులి పురుగులు నివారించాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బోదెపు గోవింద్, ఎంపీడీవో అప్పలనాయుడు



నులిపురుగు నివారణ మాత్రలను అందిస్తున్న దృశ్యం

యలమంచిలి : నులిపురుగు మాత్రలను ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గ్రామాల్లో అందరికీ విధిగా పంపిణీ చేయాలని ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు. శనివారం యలమంచిలి ఎంపీడీవో కార్యాలయంలో నులి పురుగుల నివారణపై అవగాహన పోస్టర్‌ను ఎంపీడీవో అప్పలనాయుడుతో కలసి ఆవిష్కరించి మాట్లాడుతూ నులిపురుగుల నియంత్రణకు తోడ్పడాలని కోరారు.

అచ్యుతాపురం(అనకాపల్లి):విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు నులిపురుగు నివారణ మాత్రలను వేయాలని అచ్యుతాపురం పీహెచ్‌సీ అధికారి డాక్టర్ ఆలేఖ్య తెలిపారు.ఎంపీడీవో విజయలక్ష్మి,డాక్టర్ రజనీ,సామాజిక ఆరోగ్య అధికారి కె.వేణుగోపాల్,ఆరోగ్య సహాయకులు లండా అప్పలరాజు పాల్గొన్నారు.

కోటవురట్ల: విద్యార్థులలో రక్తహీనత రాకుండా నులిపురుగుల నివారణ చేపట్టాలని డాక్టర్ సంతోష్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశం నిర్వహించి నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించారు. వాల్‌పోస్టర్ విడుదల చేసి, మాత్రలు అందజేశారు. డాక్టర్ సంతోష్‌కుమార్, ఎంపీడీవో కాశీవిశ్వనాథ రావు, ఈవోపీఆర్డీ సుబ్రహ్మణ్యం ,ఎంఈవో-1 రామారావు, గోవిందరావు పాల్గొన్నారు.

రాంబిల్లి: నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కె.ఎస్. కొండలరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన వాల్‌పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం ఎంఈవో సూర్యారావు హెచ్‌ఎంలకు ఈ మాత్రలు అందజేశారు. దిమిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్, ఈవోపీఆర్డీ రాజు , ఎంపీహెచ్‌ఈవోలు ఎస్.ఎస్.వి.ఎస్ రాజు, రఘునాథస్వామి పాల్గొన్నారు.

నక్కపల్లి: డీవార్మింగ్‌డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను శనివారం విడుదల చేసి మాట్లాడారు. ఈవో సీతారామరాజు, ఈవోపీఆర్‌డీ వెంకటనారాయణ, ఎంఈవో కుంచం నరేష్,సీడీపీవో పాల్గొన్నారు.



మాత్రలు అందజేస్తున్న డాక్టర్ వెంకటేష్



కోటవురట్లలో ఆల్బెండిజోల్ మాత్రలు అందజేస్తున్న అధికారులు

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



హరిపాలెంలో తల్లి పాల వారోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



గణపర్తిలో నిర్వహిస్తున్న ర్యాలీ

మునగపాక: తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని గణపర్తి సర్పంచ్ చదరం నాయుడు అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని గణపర్తిలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరు నెలల వయస్సు వచ్చేంతవరకు తల్లిపాలు అందించాలన్నారు. సచివాలయ కన్వీనర్ చదరం అప్పలనాయుడు, వైద్య సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని హరిపాలెంలో శనివారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్,టాటా ట్రస్టు, ఆసియన్ పెయింట్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిపారు. బ్లాక్ కోఆర్డినేటర్ హారిక, సర్పంచ్ ఎం.సూర్యనారాయణ,ఎంపీటీసీ శరగడం జ్యోతిర్మయి ప్రసాద్,అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీనారాయణ,పి.సావిత్రి,ఎల్లపు సంతోషకుమారి,సీహెచ్.మంగమ్మ పాల్గొన్నారు.

నక్కపల్లి: తల్లిపాలలోనే అధిక పోషకాలు ఉంటాయని నెల్లిపూడి సర్పంచ్ కె.సురేష్‌వర్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం నెల్లిపూడిలో అంగన్‌వాడీ సిబ్బందికి పోషకాహార సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముర్రుపాలలో ఎక్కువ మోతాదులో పోషక విలువలు ఉంటాయన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త కవితతదితరులుపాల్గొన్నారు.

కోటవురట్ల : తల్లిపాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని ఇస్తాయని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కిల్లాడ శ్రీనివాసరావు అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పాములవాక అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు మెయిన్‌రోడ్డులో ర్యాలీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రం వద్ద మానవహారంగా ఏర్పడ్డారు.



పోషకాహార వస్తువులు అందజేస్తున్న సర్పంచ్ సురేష్‌వర్మ



పాములవాకలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేస్తున్న శ్రీనివాసరావు

అమరవీరుల జ్ఞాపకార్థం శిలాఫలకం



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ నూకరాజు

మునగపాక : వాడ్రాపల్లిలో అమరవీరుల జ్ఞాపకార్థం శిలాఫలకం ఏర్పాటుకు సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు శనివారం భూమిపూజ చేశారు. నా భూమి-నా దేశం కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సచివాలయం ఆవరణలో శిలాఫలకం ఏర్పాటు చేస్తున్నట్టు సర్పంచ్ నూకరాజు తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్, వలంటీర్లు పాల్గొన్నారు.

హృద్రోగి కుటుంబానికి రూ.25 వేల సాయం



రామకృష్ణ కుటుంబ సభ్యులకు సాయం అందజేస్తున్న యువకులు

మునగపాక:అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హృద్రోగి దొడ్డి రామకృష్ణ కుటుంబ సభ్యులకు కొంత మంది యువకులు శనివారం రూ.25వేల సాయం అందజేశారు. రామకృష్ణ గుండెమార్పిడి చికిత్సకు అవసరమయ్యే సాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

మంత్రి దాడిశెట్టి రాజాకు ఎమ్మెల్యే బాబూరావు పరామర్శ



మంత్రి దాడిశెట్టి రాజాను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజాను స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పరామర్శించారు. మంత్రి దాడిశెట్టి రాజా తల్లి సత్యనారాయణమ్మ అనారోగ్య కారణాల వల్ల శుక్రవారం ఎస్.అన్నవరంలో దివంగతులయ్యారు. మంత్రి రాజాను, ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బాబూరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు పరామర్శించారు. అనంతరం సత్యనారాయణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరితో పాటు పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, ఎంపీపీ ఇనరవు పార్వతీ తాతారావు, పాయకరావుపేట పీఏసీఎస్ అధ్యక్షుడు దేవవరపు రాజేష్ ఖన్నా, గోపాలపట్నం, మాసాహెబుపేట గ్రామాల సర్పంచ్‌లు షన్నీరు బాబ్జి, గెడ్డమూరి శ్రీనివాసరావు, పార్టీ నక్కపల్లి మండల అధ్యక్షుడు సీరం నర్సింహమూర్తి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కొంకిపూడి రామకృష్ణ, వల్లేల వెంకట్, అనిశెట్టి వెంకటశ్రీను ఉన్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం:మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని కోరుతూ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ, ఏపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ బి.డి. కిరణ్‌కుమార్ కోరారు. మణిపూర్ సంఘటలను ఖండిస్తూ అడ్డురోడ్డు కూడలిలో శనివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆర్‌సీఎం చర్చి పరిధిలో సంఘ కాపరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ క్రైస్తవులపై దాడులు నివారించాలని కోరారు.నిరసన తెలిపిన సంఘ కాపరులకు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సంఘీభావం తెలిపారు.అనంతరం పలువురు సంఘ కాపరులు బైకు ర్యాలీగా ఎస్.రాయవరం వెళ్లి తహసీల్దార్ విజయ్‌కుమార్‌కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిషప్ జాషువారాయ్,మోహన్‌రావు, జిఎజ్రా,పి.జాన్‌సుందర్,ఫాదర్ మత్తీయ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



లక్ష్మికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సురేష్

అచ్యుతాపురం(అనకాపల్లి): సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వలంటీర్లు విశేషంగా కృషి చేస్తున్నారు. ఇందుకోసం వ్యయప్రయాసలకోర్చి వెళుతున్నారు. అచ్యుతాపురం మండలంలోని దుప్పితూరు గ్రామానికి చెందిన ప్రగడ లక్ష్మి విశాఖపట్నంలోని ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వలంటీర్ దేశంశెట్టి సురేష్ అక్కడకు వెళ్లి ఆమెకు పింఛన్ అందజేశారు.

జీతాలు చెల్లించాలని వినతి

అచ్యుతాపురం (అనకాపల్లి): ఉపాధ్యాయ బదిలీలు,పదోన్నతుల ద్వారా సర్దుబాటు జరిగిన 55 వేల మంది ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు పట్నాల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్. మూర్తి,బి.వెంకటేశ్వరరావు, ఎం.నరశాదేవి, వి.రామశర్మ,నూకరాజు, రెడ్డి కృష్ణ, విజయ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఈఆర్‌వో రామలక్ష్మి

నక్కపల్లి: ఓటర్ల జాబితా పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, చేర్పుల విషయంలో బీఎల్‌వోలు నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పాయకరావుపేట నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్‌అధికారి రామలక్ష్మి హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బీఎల్‌వోలతో శనివారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కొంతమంది బీఎల్‌వోలు సెలవు పెట్టడం,ఆలస్యంగా రావడం, ఈఆర్‌వో అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకపోవడం, వారిదగ్గర సరైన వివరాలు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సమావేశానికి హాజరుకాని బీఎల్‌వోలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు చెప్పారు. ఫారం6,7,8లు నింపే విషయంపై ఆమె కొంతమంది బీఎల్‌వోలను ప్రశ్నించారు.సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్లనుంచి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా బీఎల్‌వోలపై వేటు తప్పదన్నారు. నియోజకవర్గంలో 12,000 మంది కొత్త ఓటర్లను చేర్చాల్సి ఉందన్నారు. తమ అనుమతి లేకుండా బీఎల్‌వోలకు ఎటువంటి సెలవులు మంజూరు చేయొద్దని ఎంఆర్‌వో, ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో తహసీల్దార్ అంబేడ్కర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, డీటీలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీడీవో

యలమంచిలి: జగనన్న కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీడీవో అప్పలనాయుడు తెలిపారు. మండలంలో ఏటికొప్పాకలో జగనన్న కాలనీని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.వైఎస్సార్‌సీపీ నాయకుడు సేనాపతి రాము మాట్లాడుతూ విద్యుత్, నీరు, వీధి దీపాలపై అధికారులు దృష్టిసారించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కరణం రవి, జేఈ సోమశేఖర్,హౌసింగ్ ఏఈ క్రాంతి,సచివాలయం కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో క్లీన్ కార్యక్రమం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో శనివారం పుస్తకాలను శుభ్రపరిచారు. పాఠకులకుఅందుబాటులో ఉండే విధంగా సరిచేశారు. గ్రంథాలయాధికారి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ నెల మొదటి శనివారాన్ని పురస్కరించుకుని గ్రంథాలయ పరిసరాల్లో క్లీన్ కార్యక్రమం చేపట్టారు.

'అమ్మ ఒడి'పై ఆందోళన వద్దు



కె.వెంకటాపురంలో వివరాలు తెలుసుకుంటున్న జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్

కోటవురట్ల: అమ్మ ఒడి పథకం నగదు అకౌంట్లలో జమ కాని వారు ఆందోళన చెందవద్దని, నివేదిక తయారు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్ అన్నారు. కె.వెంకటాపురంలోని గ్రామ సచివాలయం వద్ద అమ్మ ఒడి నగదు జమకాని వారితో శనివారం సమావేశం నిర్వహించి, వివరాలు సేకరించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైల శ్రీదేవి మంగా ఇందిర భవాని తదితరులు పాల్గొన్నారు.